'అక్షర దర్బార్' voice of the people
విలేకరులు కావలెను
'అక్షర దర్బార్' దినపత్రికలో పనిచేసేందుకు ఉమ్మడి జిల్లాలోని
జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల స్థాయి,
వరంగల్, హనుమకొండ, క్రైం విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్న వారు కింద ఉన్న మెయిల్, వాట్సాప్ కు దరఖాస్తు పంపగలరు.
9581856444 ceo@aksharadarbar.com

www.aksharadarbar.com
మంగళవారం 27, ఫిబ్రవరి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :26 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

చలో మేడిగడ్డ!

కాళేశ్వరంపై ఎత్తుకు పై ఎత్తులు!

- ఇప్పటికే సీఎంతో పాటు మంత్రుల బృందం పర్యటన
- అసెంబ్లీలోనూ తీవ్రస్థాయిలో చర్చ..
- కాంగ్రెస్ కౌంటర్ గా బీఆర్ఎస్ నేతల కాళేశ్వరం పర్యటన
- మార్చి 1న చలో మేడిగడ్డ పర్యటనకు పిలుపునిచ్చిన కేటీఆర్

03

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ, ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలను బయట పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలోనూ తీవ్రస్థాయిలో చర్చించింది. దీనికి కౌంటర్ బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మార్చి 1న చలో మేడిగడ్డకు పిలుపునివ్వడంతో రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. - అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

ఆత్మకూరు ఎస్సైపై వేటు

- బీఆర్ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ
- ఘటనపై విచారించి చర్యలు చేపట్టిన సీపీ

03



బీఆర్ ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- ఎస్సైని సస్పెండ్ చేసిన సీపీకి కృతజ్ఞతలు
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

03

ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీ

02

- భూపాలపల్లి సీసీఎఫ్ గా ప్రభాకర్
- వరంగల్, మానుకోటకు కొత్త డీఎఫ్ఓలు

మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం!

మరో రెండు గ్యారెం టీల తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సచివాలయంలో మంగళవారం ప్రారంభించారు. పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని స్పష్టం చేశారు.
— అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

- రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్..
- అర్హులకు మరో అవకాశం..
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా సచివాలయంలోనే ప్రారంభం..

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం!

- రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్..
- అర్హులకు మరో అవకాశం..
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా సచివాలయంలోనే ప్రారంభం..
- సోనియమ్మ మాట శిలాశాసనం : సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : మరో రెండు గ్యారంటీలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్సిలిండర్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సచివాలయంలో మంగళవారం ప్రారంభించారు. పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశమని తెలిపారు. అందులో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామన్నారు.

సోనియమ్మ మాట శిలాశాసనం

"మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని – సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధివిధానాలు రూపొందించారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నాం. హామీలు అమలు చేయడంలో మా ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం. సోనియా గాంధీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం" ఆర్థిక ఇబ్బందులున్నా ఆరు గ్యారంటీలు అమలు ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల హామీలైన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్కారణంగా ఈ పథకాల ప్రారంభ వేదికను చేవేళ్ల నుంచి సచివాలయానికి మార్చినట్లు పేర్కొన్నారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించింది ఆనాటి యూపీఏ ప్రభుత్వం అన్నారు. యూపీఏ సర్కార్ రూ.1,500కే పేదలందరికీ గ్యాస్కనెక్షన్లు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చాక... రూ.400 ఉన్న గ్యాస్సిలిండర్ధరను రూ.1,200కి పెంచిందని ఆరోపించారు. పేదలకు గ్యాస్సిలిండర్భారం కాకూడదని రూ.500కే గ్యాస్ సిలిండర్అందిస్తున్నామన్నారు.

అర్హులకు అవకాశం

రాష్ట్రంలో అర్హులందరికీ గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లు వస్తుందన్నారు. అర్హత ఉండి ఎవరైనా ప్రభుత్వ పథకాలకు అప్లై చేయకపోతే మళ్లీ దరఖాస్తుకు అవకాశం కల్పిస్తామన్నారు. మండల కార్యాలయాలకు వెళ్లి ప్రజాపాలన అధికారికి ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి. ప్రావీణ్య

అర్హులకు రుణాలు అందజేయాలి

వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హత కలిగిన వారికి రుణం కల్పించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో పీఎం విశ్వకర్మ యోజన పథకం జిల్లా మానిటరింగ్ కమిటీ మొదటి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధ్యక్షతన జరిగింది. స్వీకరించిన దరకాస్తులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి నైపుణ్య ధ్రువీకరణ తర్వాత 5–7 రోజుల పాటు ప్రాథమిక శిక్షణ ఉంటుందని, అదేవిధంగా 15 రోజుల పాటు అధునాతన శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ తర్వాత రూ.15 వేల విలువైన పనిముట్లను ప్రోత్సాహకంగా అందిస్తారని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా మొదటి విడతగా రూ.లక్ష, రెండో విడతగా రూ.రెండు లక్షల రుణం అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహ మూర్తి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యా దేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాల్, జిల్లా వెనుకబడిన అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, సివిల్ సప్లయ్ అధికారి లావణ్య, డీపీవో కల్పన , జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

- మేయర్ గుండు సుధారాణి
- ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

అక్షర దర్బార్, వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో సాధారణ నిధులు (జీఎఫ్) ఎస్సీ సబ్ ప్లాన్, పట్టణ ప్రగతి నిధులు, ముఖ్యమంత్రి హామీ నిధులు (సీఎంఏ) 15వ ఫైనాన్స్ నిధుల కింద 2020–21 మే నుంచి ఇప్పటివరకు పూర్తి చేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన నివేదికను డివిజన్ల వారీగా సమర్పించాలని వరంగల్ మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రధాన నాలాలైన భద్రకాళి, వడ్డేపల్లి నాళాలు, రాంనగర్, గుండ్ల సింగారం దర్గా, బట్టుపల్లి ప్రాంతాల్లో అంతర్గత మురుగునీటి కాలువలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసి పనులను చేపట్టి వర్షాకాలం ప్రారంభంలోగా పూర్తి చేయాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆవాసాలకు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు బీఎల్ శ్రీనివాస రావు, రాజయ్య, శ్రీనివాస్, డీఈలు సంతోష్ బాబు, సారంగం, రవికిరణ్, రవీందర్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఏజీపీగా రాధ

అక్షర దర్బార్, హనుమకొండ: హనుమకొండ సుబేదారికి చెందిన రాధా సందీప్తిరెడ్డి కట్ల హైకోర్టు ఏజీపీగా నియమితులయ్యారు. ఈ పదవిలో ఆమె మూడేళ్ల పాటు ఉంటారు. ఈ మేరకు తాజాగా జీవో విడుదలైంది.

ఐఎఫ్ఎస్ అధికారుల బదిలీ

- భూపాలపల్లి సీసీఎఫ్ గా ప్రభాకర్
- వరంగల్, మానుకోటకు కొత్త డీఎఫ్ వోలు

అక్షర దర్బార్, హనుమకొండ: అటవీ శాఖలో 8 మంది ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుతం వెయిటింగ్ లో ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి షఫీయుల్లా రూరల్ డెవలప్మెంట్ స్పెషల్ కమిషనర్ గా, ప్రియాంక వర్గీస్ హైదరాబాద్ సీసీఎఫ్, ఆశ ఫారెస్ట్ సిద్దిపేట జిల్లా ములుగులోని ఫారెస్ట్ కాలేజ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డీన్ గా, కాళేశ్వరం సర్కిల్ సీసీఎఫ్ గా బి. ప్రభాకర్ నియమితులయ్యారు. మహబూబాబాద్ జిల్లా అటవీ అధికారి టి.రవికిరణ్ మీ సేవ కమిషనర్ గా, వరంగల్ జిల్లా అటవీ అధికారి అర్పణ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. ఏటూరునాగారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ అనూజ్ అగర్వాల్ ను వరంగల్ జిల్లా అటవీధికారిగా, అమరాబాద్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి విశాల్ బత్తులను మహబూబాబాద్ జిల్లా అటవీ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాళేశ్వరం సర్కిల్ సీసీఎఫ్ గా నియమితులైన బి.ప్రభాకర్ భూపాలపల్లి కేంద్రంగా విధులు నిర్వహిస్తారు.

సీపీని కలిసిన నూతన సీఐలు

అక్షర దర్బార్, వరంగల్ : దుగ్గొండి, పర్వతగిరి సర్కిల్ పోలీస్ స్టేషన్లకు నూతనంగా నియమించబడిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజగోపాల్, శ్రీనివాస్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కాళేశ్వరంపై ఎత్తుకు పైఎత్తులు!

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి:

- మేడిగడ్డ నాణ్యతాలోపాలను బయటపెట్టిన కాంగ్రెస్
- సీఎంతోపాటు మంత్రుల బృందం పర్యటన
- అసెంబ్లీలోనూ తీవ్రస్థాయిలో చర్చ..
- కాంగ్రెస్ కు కౌంటర్ గా బీఆర్ఎస్ నేతల కాళేశ్వరం టూర్
- మార్చి 1న 'చలో మేడిగడ్డ' పిలుపునిచ్చిన కేటీఆర్

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ, ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలను బయట పెట్టిన కాంగ్రెస్ అసెంబ్లీలోనూ తీవ్రస్థాయిలో చర్చించింది. దీనికి కౌంటర్ గా బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్చి 1న 'చలో మేడిగడ్డ'కు పిలుపునివ్వడంతో రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది.

నీళ్లు, నిధులు, నియామకాల కోసం గర్జించిన తెలంగాణ

నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ గర్జించిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో వందల కిలోమీటర్లు గోదావరి ప్రవహిస్తున్నా గతంలో ఎడారిగా ఉండేదని తెలిపారు. తలాపున పారుతోంది గోదావరి.. మన చేను, సేలక ఎడారి.. అని అప్పట్లో పాటలు రాశారని గుర్తు చేశారు. ఉమ్మడి ఏపీలో నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్కన్నీళ్లు పెట్టించిందని విమర్శించారు. కాంగ్రెస్గతంలో జలయజ్ఞం చేపట్టిందని, కానీ అది జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంద్రం, ఏపీ, మహారాష్ట్రలోనూ కాంగ్రెస్అధికారంలో ఉన్నా ప్రాజెక్టుల కోసం అనుమతులు తీసుకురాలేదని మండిపడ్డారు.

ప్రాజెక్టు వల్లే భూగర్భ జలాలు..

కాళేశ్వరం జలాలతో వాగులు, చెరువులు నింపామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఆ ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పెరిగి చెరువులు నిండాయని తెలిపారు. కాళేశ్వరం వల్ల పాతాళగంగం పైకి వచ్చిందన్న కేటీఆర్, తెలంగాణకు నీళ్లు కావాలంటే ఎత్తిపోయాల్సిందేనని అన్నారు. తెలంగాణ భౌగోళిక స్వరూపం వల్ల నీళ్లు కావాలంటే ప్రాజెక్టులు కట్టి ఎత్తిపోయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆకలి కేకల తెలంగాణ కాళేశ్వరం వల్ల అన్నపూర్ణగా మారిందని పునరుద్ఘాటించారు. కాళేశ్వరమంటే ఏంటో సజీవంగా చూపెడుతామని వెల్లడించారు.

మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఎక్కువ..

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్ర జలసంఘం చెప్పింది. తుమ్మిడిహట్టి కంటే మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఎక్కువ. మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఎక్కువ కాబట్టే కాళేశ్వరం ప్రారంభించాం. కాళేశ్వరం నిర్మించడం కోసం మహారాష్ట్రతో వివాదం ఉన్నా సామరస్యంగా పరిష్కరించాం. కాళేశ్వరం అంటే కేవలం ఒక బ్యారేజీ కాదు. 15 రిజర్వాయర్లు, 21 పంప్హౌజ్లు, 203 కిలో మీటర్ల సొరంగాలు. మేడిగడ్డలో 84 పిల్లర్లు ఉంటే 3 కుంగిపోయాయి. 3 పిల్లర్లు కుంగితే బ్యారేజీ మొత్తం కొట్టుకుపోయినట్లు చెబుతున్నారు. గతంలో ఫరక్కా బ్యారేజీలోనూ ఇలా జరిగింది. 1957లో కడెం ప్రాజెక్టే కొట్టుకుపోయింది. ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీల్లోనూ సమస్యలు వచ్చాయి".

ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే..

ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు మేడిగడ్డ వెళ్తామని కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు చూపెడతామని చెప్పారు. మార్చి 1వ తేదీ నుంచి బీఆర్ఎస్ చలో మేడిగడ్డ కార్యక్రమం ఉంటుందని, 150 నుంచి 200 మంది బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో చలో మేడిగడ్డ నిర్వహిస్తామని ప్రకటించారు. చలో మేడిగడ్డ కార్యక్రమంలో తొలి రోజు కాళేశ్వరం వెళ్తామని, విడతల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సమగ్రంగా సందర్శిస్తామని తెలిపారు. తెలంగాణ భవన్నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమం ఉంటుందని వివరించారు. రూ.90 వేల కోట్లు పెట్టి 90 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని ఉత్తమ్అంటున్నారని, ఎస్సారెస్పీ కట్టిన 11 ఏళ్లకు 25 వేల ఎకరాలకు కాంగ్రెస్నీళ్లు ఇచ్చింది. కాళేశ్వరం వల్ల గోదావరిలో మన వాటా సాధించుకున్నాం. కాళేశ్వరం కట్టి 88 మీటర్ల నుంచి 618 మీటర్లకు నీటిని లిఫ్ట్చేశాం. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ఇరిగేషన్ప్రాజెక్టు నిర్మించాం. ఎల్లంపల్లి, మిడ్మానేరు, మేడిగడ్డ నుంచి నీటిని లిఫ్ట్చేసేలా కాళేశ్వరం నిర్మించాం. ముంపు ఉంటుందని తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత నిర్మాణానికి మహరాష్ట్రలోని బీజేపీ ప్రభుత్వం అంగీకరించలేదు. తుమ్మడిహట్టి వద్ద నీటిలభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పింది. నీటి కోసం ప్రత్యామ్నాయం చూసుకోవాలని సీడబ్ల్యూసీ సూచించింది. వ్యాప్కోస్సర్వే, నిపుణులతో సంప్రదింపుల తర్వాతే కాళేశ్వరం నిర్మించామని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

కాళేశ్వరంపై కుట్ర

సీఎం తీరు చూస్తే కాళేశ్వరంపై కుట్ర చేస్తున్నారని అనిపిస్తుందని కేటీఆర్ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీలూ కొట్టుకుపోవాలనేది సీఎం ఆలోచన అని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వమే కుట్ర చేస్తోందని భావిస్తున్నానని పేర్కొన్నారు. మరమ్మతులు చేయకుండా ప్రాజెక్టు కొట్టుకుపోయేలా చేసే ఆలోచనలో ఉన్నారని వ్యాఖ్యానించారు. క్షుద్ర రాజకీయాల కోసం మేడిగడ్డను బలి చేయవద్దని హితవు పలికారు. తమపై కక్షతో నీళ్లు ఇవ్వకుండా రైతులకు అన్యాయం చేయవద్దని సూచించారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం మాని పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వానాకాలం రాకముందే మేడిగడ్డపై మేల్కొని, కాలయాపన చేయకుండా కాళేశ్వరంపై పరిష్కారం చూపండని రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేష్ బాబు

విద్యార్థులు ఇష్టపడి చదవాలి..

రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేష్ బాబు

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేష్ బాబు అన్నారు. మంగళవారం తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో ఉచితంగా స్కూల్ బ్యాగులు, షూ, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దాతలు అనంతుల సౌమ్య-అన్వేష్ కుమారుడు అయాన్ష్ పుట్టినరోజు కానుకగా రూ.25వేల విలువైన విద్యా పరికరాలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ పూర్వ అధ్యక్షుడు బ్రహ్మదేవర ఆనందరావు, వైస్ ప్రెసిడెంట్ అనంతుల కుమారస్వామి, ఇంఛార్జి హెచ్ఎం నాగేశ్వరాచారి, పీఆర్టీయూ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బాధ్యులు రఘు, టీపీటీఎఫ్ అధ్యక్షుడు వీరస్వామి, మందపల్లి హెచ్ఎం కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు పద్మశ్రీ, నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మక్క తల్లి పూజారి మృతి..

మేడారంలో విషాదం..

అక్షర దర్బార్, మేడారం : సమ్మక్క– సారలమ్మ మేడారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సమ్మక్క తల్లి పూజారి సిద్దబోయిన దశరథం అనారోగ్య కారణాలతో మంగళవారం మృతి చెందాడు. దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో ఇటీవలే మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాదం నెలకొంది.

ఆత్మకూరు ఎస్సైపై వేటు

- బీఆర్ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ
- ఘటనపై విచారించి చర్యలు చేపట్టిన సీపీ
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

వరంగల్ అక్షర దర్బార్ : ఆత్మకూరు ఎస్సై జి.ప్రసాద్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ను సస్పెండ్ చేస్తూ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క –సారలమ్మ జాతరలో జై తెలంగాణ నినాదాలు చేసిన కొందరు ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి అదుపులోకి తీసుకున్నారు. విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి, అక్రమ కేసులు బనాయించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో పాటు ఇతర నేతలు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీపీ అంబర్ కిషోర్ ఝా విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో బాధ్యులైన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న బీఆర్ఎస్ పార్టీ 'చలో ఆత్మకూరు' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ముట్టడికి సన్నద్ధమవుతున్న నేపథ్యంలో ఆత్మకూరు ఎస్సై ప్రసాద్ ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు విడుదల చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎళ్లవేలలా అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి విచక్షణారహితంగా కొట్టిన ఆత్మకూర్ ఎసై దుర్గాప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు. సీపీ నిర్ణయంపై పరకాల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేసును మరింత లోతుగా దర్యాప్తు జరిపి ఇందులో భాగస్వాములైన ఇతర అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సై సస్పెన్షన్ నేపథ్యంలో ఈనెల 28న చేపట్టనున్న 'చలో ఆత్మకూరు' ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఘటన జరిగినప్పటి నుంచి అండగా ఉన్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి చల్లా ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2

- వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు
- రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో 5 లక్షలమందికి ఉద్యోగాలు
- వైరస్ భయాలన్నింటికీ హైదరాబాద్ ప్రపంచానికి ఆశాదీపం
- బయో ఏషియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: త్వరలోనే హైదరాబాదులో జీనోమ్ వ్యాలీ రెండో ఫేజ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైటెక్స్ లో హెల్త్కేర్, లైఫ్ సైన్సెస్ బయో ఏషియా-2024 సదస్సును మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సెలెన్స్ 2024 అవార్డుకు ఎంపికైన నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్.సెమెంజాను సీఎం అభినందించారు. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సెమెంజాకు అవార్డును అందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'మూడు వందల ఎకరాల్లో రూ.2000 కోట్ల పెట్టుబడులతో జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.. లక్ష కోట్ల పెట్టుబడులతో పది ఫార్మా విలేజీల ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే మొదలైందని అన్నారు. దీంతో మౌలిక సదుపాయాలతో పాటు ఔత్సహిక పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలే కాకుండా 5 లక్షల మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. వికారాబాద్, మెదక్, నల్గొండ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా సెక్టార్లలో ఈ ఫార్మా విలేజ్ లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కేవలం గంట ప్రయాణ దూరంలోనే వీటిని ఏర్పాటు చేస్తున్నందున ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలందరికీ ఎంతో సదుపాయంగా ఉంటుందని పునరుద్ఘాటించారు. కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళనలున్న పరిస్థితుల్లో హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న బయోఏషియా సదస్సు కీలకంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. బయోసైన్స్ రాజధానిగా హైదరాబాద్ నేడు యావత్ మానవాళికి భరోసాగా నిలిచిందని అన్నారు. వైరస్ భయాలను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకాన్ని హైదరాబాద్ కలిగించిందని, ఇప్పుడు ప్రపంచంలో వినియోగించే ప్రతి మూడు వ్యాక్సిన్లలో ఒకటి హైదరాబాదులోనే ఉత్పత్తి అవుతోందని గుర్తు చేశారు. ఆరోగ్య భద్రత విషయంలో ప్రపంచంలోని అందరి సమస్యలు ఒకేలా ఉన్నాయని కోవిడ్ నిరూపించిందని, అయితే సమస్యల పరిష్కారాలను కూడా మనం కలిసికట్టుగానే సాధించాలని సీఎం సూచించారు. ఒక్క బయో సైన్సెస్ లోనే కాదు, ఐటీ-సాఫ్ట్ వేర్, రీసెర్చ్, స్టార్టప్ రంగాలకు రాజధానిగా ఉన్న హైదరాబాద్ ను మరింత సమున్నతంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అంతర్జాతీయ, దేశీయ సంస్థలు ఇక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన అనుకూల వ్యవస్థలను బలోపేతం చేశామన్నారు. చిన్న స్టార్టప్ లు, పెద్ద కార్పొరేట్ కంపెనీలకు వారధిగా నిలిచే ఎంఎస్ఎంఈ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. "మీరు నింగిలోని తారల వద్దకు చేరాలని కలలు కంటే.. మిమ్మల్ని అక్కడికి తీసుకెళ్లే రాకెట్ లా మా ప్రభుత్వం పనిచేస్తుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఇటీవల దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు భారీ స్థాయిలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఏటా 5 కోట్ల డోసుల వ్యాక్సిన్ల ఉత్పత్తే లక్ష్యంగా ప్రఖ్యాత టకేడా సంస్థ ఇక్కడి బయోలాజికల్-ఈ సంస్థతో కలిసి హైదరాబాద్ లో తయారీ కేంద్రం నెలకొల్పడాన్ని స్వాగతించారు. వైరస్ ల వల్ల ప్రపంచంలో నెలకొన్న భయాలకు హైదరాబాద్ నుంచి నమ్మకాన్ని కల్పిస్తున్నామని సీఎం అన్నారు. జర్మనీకి చెందిన మిల్టేనీ సంస్థ తన రీసెర్చ్ సెంటర్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేసిందని చెప్పారు. మానవాళికి మంచి చేసే చర్చలు, ముందడుగుతో హైదరాబాద్ బయో ఏషియా సదస్సు విజయవంతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ప్రజల తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. మంచినీటి ట్యాంకులు, బోర్ వెల్స్, హ్యాండ్ పంపులను వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. ప్రతి నెలా 1, 11, 21 తేదీల్లో గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలని చెప్పారు. నీటి నాణ్యతను పరిశీలించి క్లోరినేషన్ చేయాలని అన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విజయ లక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ నిర్మల, డీఆర్డీవో నరేష్, డీపీవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మెపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మెపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రేగుల మొగిలి ముదిరాజ్, కోశాధికారి పెండం మధుసూదన్ ముదిరాజ్ హాజరయ్యారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) సభ్యులు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా పుట్ట తిరుపతి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కౌటం రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పడమటి నరేష్ ముదిరాజ్, చెక్క బాబురావు ముదిరాజ్, సంయుక్త కార్యదర్శులుగా సమ్మటి కృష్ణ ముదిరాజ్, అల్లి రాజు ముదిరాజ్, ఆకుల రాజు కుమార్ ముదిరాజ్, ఆకుల రాకేష్ ముదిరాజ్, కోశాధికారిగా జోరు ఈశ్వర్ ముదిరాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొలిపాక నరసింహారావు ముదిరాజ్, సలహాదారులుగా రెడ్డి ప్రణయ్, కార్యవర్గ సభ్యులుగా కౌటం సాంబయ్య ముదిరాజ్, కౌటం కమలాకర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.

పకడ్బందీగా ఎస్సెస్సీ పరీక్షలు..

హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

అక్షర దర్బార్, హనుమకొండ : మార్చిలో జరగే పదో తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎక్కడ కూడా పొరపాటు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీస్ భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, ఏసీజీఈ చలపతిరావు, ఎంఈవోలు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

రేపటి నుంచే ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు
- మంచి ఫలితాలు సాధించాలి : కలెక్టర్ భవేష్ మిశ్రా

రేపటి నుంచి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. ఒక్క నిమిషం నిబంధనలు అమల్లో ఉన్నందున నిర్దేశిత సమయం కంటే ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. పరీక్షా కేంద్రాలను స్థానిక తహసీల్దార్లు తనిఖీ చేయాలని చెప్పారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిలను అధిగమించేందుకు 14416, 18008914416 కంట్రోల్ రూము నంబర్లు ద్వారా మానసిక నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తారని కలెక్టర్ భవేష్ మిశ్రా పేర్కొన్నారు.

డైరీ ఆవిష్కరణ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన సంవత్సర డైరీని మంగళవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు డీపీఆర్వో శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా, పాల్గొన్న టీయూడబ్ల్యూజే ఐజేయూ నాయకులు